మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 145
పేజీలు : 3

శుక్రవారం 19.12.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ముగ్గురు ఉద్యోగుల సస్పెన్షన్

- అక్రమాలపై జీఎంసీ కమిషనర్ చర్యలు

**టి మీడియా,డిసెంబర్ 18 , సంగడిగుం ట :**



ఇంటి పన్ను రశీదులో పేరు మార్పిస్తామని, అనధికారక నిర్మాణాలు ప్రోత్స హిసున్న ముగ్గురు ఉద్యోగులపై జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు చర్య లు తీసుకున్నారు. అక్రమవసూళ్లపై అందిన ఫిర్యాదులతో సంగడిగుం టలోని సచివాలయం 45లో డేటా ఎంట్రీ ఆపరేటర్ సాయికుమార్ పైన, అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తున్నారని కాకాని రోడ్డులో ఇన్చార్జి టీపీబీఓ యాసిర్ అహ్మద్, ప్లానింగ్ సెక్రటరి ఆవుల వెంకటకృష్ణలను సస్పెండ్ చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్, సచి వాలయ ఉద్యోగులు అక్రమాలకు పాల్పడినా, అనధికారికంగా డబ్బు లు వసూలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నిరసనల మధ్య వీబీ జీ రామ్ జీ

# బిల్లుకు ఆమోదం

### ప్రతులను చించేసిన విపక్షాలు



**టి మీడియా,డిసెంబర్ 18, ఢిల్లీ బ్యూరో :**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' స్థానంలో కేంద్రం కొత్తగా తీసుకొస్తున్న వికసిత్ భారత్ రోజ్ గార్ ఆజీవికా హామీ మిషన్ గ్రామీణ్' బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. విపక్షాల నిరసనల మధ్యే వీబీ జీ రామ్ జీ బిల్లుకు ఆమోదం లభించింది. ఆమోద సమయంలో వెల్‌లోకి వచ్చిన విపక్ష సభ్యులు బిల్లు ప్రతులు చించి విసిరేశారు. బిల్లు ఆమోదం తర్వాత సభ శుక్రవారానికి వాయిదా పడింది.బిల్లుపై చర్చలో భాగంగా మాట్లాడిన కేంద్రవ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అనేక లోపాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రాలు కార్మికులపై ఎక్కువగా ఖర్చు చేసి అభివృద్ధి పనులకు తక్కువగా ఖర్చుచేశాయని తెలిపారు. యూపీఏ కన్నా ముందు ఉన్న ప్రభుత్వాలు కూడా నరేగా మాదిరి ఉపాధి గ్యారంటీ పథకాలను ప్రారంభించాయని తెలిపారు. 2009 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నరేగా పథకానికి మహాత్మా గాంధీ పేరును అప్పటి యూపీఏ ప్రభుత్వం పెట్టిందని శివరాజ్‌సింగ్ ఆరోపించారు. భారత్-పాకిస్థాన్ విభజనకు ఒప్పుకొని గాంధీ ఆదర్శాలకు కాంగ్రెస్ పార్టీ తూట్లు పొడిచిందని విమర్శించారు.

**మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడతాం : ఖర్గే**
అంతకు ముందు వీబీ జీ రామ్ జీ బిల్లును వ్యతిరేకిస్తూ పార్లమెంటు ప్రాంగణంలో విపక్షాలు నిరసన తెలిపాయి. వెంటనే బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశాయి. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అని రాసి ఉన్న పెద్ద బ్యానర్‌తో గాంధీ విగ్రహం నుంచి మకర ద్వారం వరకు విపక్ష ఎంపీలు ర్యాలీ చేశారు. ఇందులో కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే, ఎంపీలు కేసీ వేణుగోపాల్, కనిమ్మొళి, టీఆర్ బాలు, ఏ. రాజా తదితర పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరును తొలగించడం ద్వారా కేంద్రం ప్రజాస్వామ్యాన్ని చంపేస్తోందని ఎంపీ కేసీ వేణుగోపాల్ అన్నారు. వీబీ జీ రామ్ బీ బిల్లును పార్లమెంటు స్థాయి సంఘానికి పంపాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీని అవమానించడమే కాకుండా, గ్రామాల్లో సామాజిక, ఆర్థిక పరివర్తన తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన పని హక్కును కూడా అణచివేసిందని మల్లికార్జు ఖర్గే ఉన్నారు. ప్రభుత్వ ఈ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడతామని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

పల్లె ప్రాంత నిరుపేదలకు ఉపాధి కల్పించడం కోసం 2025లో అప్పటి యూపీఏ ప్రభుత్వం 'ఎన్‌ఆర్‌ఈజీఏ' చట్టాన్ని తీసుకొచ్చింది. తర్వాత 2009లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చారు. ఇక ఈ కొత్త బిల్లు ప్రకారం, పేరు మార్చడంతోపాటు ఉపాధి హామీ పథకం అమలులో గుణాత్మకమైన మార్పులను కేంద్రం తీసుకురానుంది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి సంవత్సరంలో కనీసం 125 రోజుల పాటు వేతనంతో కూడిన ఉపాధి కల్పించనున్నారు. దీని ద్వారా సుసంపన్న, సుస్థిర గ్రామీణాభివృద్ధిని సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే పర్యవేక్షణకే కేంద్రానికే పరిమితం కానుంది. నిర్వహణ, జవాబుదారీతనం రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. రైతులకు కూలీల లభ్యత పెరిగి కూలీరేట్లు నియంత్రణలో ఉండేందుకు వీలుగా వ్యవసాయ సీజన్లో 60 రోజులపాటు ఉపాధి హామీ పనులను నిలిపివేయాలని ప్రతిపాదించారు. ఉపాధి కల్పించడంతోపాటు నాలుగు ప్రాధాన్య రంగాల్లో చిరకాలం మన్నే మౌలికవసతుల కల్పనకు కొత్త చట్టం వీలు కల్పిస్తుంది. ప్రతిపనినీ వ్యూహాత్మక దృష్టితో చేపడతారు. జలభద్రత, మౌలికవసతుల కల్పన, జీవనోపాధి సృష్టి, వాతావరణ మార్పులను తట్టుకొని నిలిచే నిర్మాణ పనులపై దృష్టి సారించి వాటిద్వారా గ్రామీణ ప్రాంతాలకు ఉపయోగపడే ఆస్తులను కల్పిస్తారు. కూలీల డిజిటల్ హాజరు, డిజిటల్ చెల్లింపులతోపాటు డేటా ఆధారిత ప్రణాళికలకు ప్రాధాన్యమిస్తారు.

## 27న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

### ఉపాధి హామీ పథకం, అసెంబ్లీ ఎన్నికలపై చర్చ



**టి మీడియా,డిసెంబర్ 18 , ఢిల్లీ బ్యూరో :**
కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణయాత్మక వింగ్ అయిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ఈ నెల 27వ తేదీన జరగనుంది. కేంద్ర ప్రభుత్వం ఎంజీఎన్‌రేగా పథకాన్ని రద్దు చేసి కొత్త చట్టాన్ని తీసుకురావడంపై, అలాగే దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

**ఆ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కోసం**
బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన పరాజయం తర్వాత జరుగుతున్న మొదటి %జఔజ% సమావేశం కావడం వల్ల దీనికి ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. అంతేకాదు, 2026 తొలి అర్ధభాగంలో జరగనున్న అసోం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, బంగాల్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీ వ్యూహాన్ని సీడబ్ల్యూసీ సమావేశంలో ఖరారు చేసే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

**ఎంజీఎన్‌రేగా రద్దుపై పోరాటం**
యూపీఏ ప్రభుత్వ హయాంలో అమల్లోకి వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను రద్దు చేసి, దాని స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ బిల్లును లోక్‌సభ గురువారం ఆమోదించింది. ఈ సమయంలో విపక్ష ఎంపీలు వెల్‌లోకి వచ్చి నిరసన చేపట్టాయి. కొందరు ప్రతిపక్ష నేతలు వీబీ జీ రామ్ జీ బిల్లు ప్రతులను చించి విసిరేశారు. ఆ గందరగోళం నేపథ్యంలో లోక్‌సభ శుక్రవారానికి వాయిదా పడింది.

అయితే కేంద్రప్రభుత్వం నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇది కేవలం పథకానికి పేరు మార్చడం కాదని, ప్రపంచంలోనే అతిపెద్ద ఉపాధి హామీ పథకాన్ని వ్యవస్థాపితంగా అంతమొందించడమేనని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కానీ బిల్లుపై చర్చ సందర్భంగా విపక్షాల ఆరోపణలకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ బదులిచ్చారు. మహాత్మాగాంధీ సిద్ధాంతాలకు అనుగుణంగానే మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. పేదల హక్కును లాక్కుంటున్నారు కొత్త చట్టం ద్వారా ప్రభుత్వం పేదల నుంచి పని చేసే హక్కును లాక్కుంటోందని ఖర్గే ఆరోపించారు. ఇది ఎంజీఎన్‌రేగా పథకానికి మరణశాసనమని, దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని తెలిపారు. ఎంజీఎన్‌రేగా ద్వారా కోట్లాది గ్రామీణ కుటుంబాలకు ఉపాధి లభించిందని, ముఖ్యంగా కష్టకాలాల్లో ఇది పేదలకు పెద్ద అండగా నిలిచిందని కాంగ్రెస్ నేతలు గుర్తుచేస్తున్నారు. మహాత్మా గాంధీ పేరుతో ఉన్న పథకాన్ని తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలను అవమానించడమేనని పార్టీ ఆరోపిస్తోంది.

**కొత్త బిల్లులో ఏముంది?**
బిల్లు ప్రకారం, ప్రతి గ్రామీణ కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో 125 రోజుల వేతన ఉపాధి హామీ కల్పిస్తామని ప్రభుత్వం చెబుతోంది. అయితే, ఈ ఉపాధి అమలు విధానం, నిధుల కేటాయింపు, పని లభ్యత వంటి అంశాల్లో స్పష్టత లేదని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. చట్టం అమల్లోకి వచ్చిన ఆరు నెలల్లోగా రాష్ట్రాలు కొత్త చట్టానికి అనుగుణంగా తమ పథకాలను రూపొందించాల్సి ఉంటుంది. అయితే, దీనివల్ల కేంద్రం బాధ్యత తగ్గిపోయి, రాష్ట్రాలపై భారం పడుతుందని కాంగ్రెస్ వాదిస్తోంది.

**రాజకీయ వ్యూహంపై కీలక నిర్ణయాలు**
సమావేశంలో ఎంజీఎన్‌రేగా అంశంతో పాటు, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా చర్చ జరగనుంది. బిహార్ ఎన్నికల ఫలితాలపై సమీక్ష, సంస్థాగత మార్పులు, రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం వ్యూహాత్మక ప్రణాళికలు సమావేశంలో ప్రధాన అజెండాగా ఉండనున్నాయి. మొత్తానికి, డిసెంబర్ 27న జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం పార్టీ భవిష్యత్ దిశను నిర్ణయించే కీలక మలుపుగా మారనుందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.


## పంచాయతీ ఫలితాలు

# మా పాలనపై తీర్పు

- 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు
-ముఖ్యమంత్రి రేవంత్

**టి మీడియా,డిసెంబర్ 18 ,హైదరాబాద్ బ్యూరో :** ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లు అయిన తర్వాత జరిగిన ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్?ను ఆదరించారని సీఎం రేవంత్?రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్? పార్టీ అదుతేమైన ఫలితాలు సాధించిందన్నారు. హైదరాబాద్?లో జరిగిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్?రెడ్డి గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలపై మాట్లాడారు.విలేకరులుఅడిగినప్రశ్నలకుముఖ్యమంత్రిసవ రాధానమిచ్చారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్?రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో 12,702 పైగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు పూర్తి అయ్యాయనితెలిపారు.ఎన్నికలుప్రశాంతంగా,ప్రజాస్వామ్య బద్ధంగా జరిగాయని చెప్పారు. ఎన్నికలు సజావుగా నిర్వహించిన అధికారులకు అభినందనలు తెలిపారు. పార్టీ విజయం కోసం కష్టపడిన కాంగ్రెస్? కార్యకర్తలందరికీ ధన్యవాదాలు చెప్పారు.7,522 గ్రామ పంచాయతీలను కాంగ్రెస్? పార్టీ గెలిచిందని, 820 సర్పంచ్? స్థానాలను కాంగ్రెస్? రెబల్? అభ్యర్థులు గెలిచారని వివరించారు. 62 శాతం సర్పంచ్? స్థానాలను కాంగ్రెస్? పార్టీ గెలిచిందన్నారు. చాలా గ్రామాల్లో బీఆర్?ఎస్?, బీజేపీ కలిసి పని చేశాయని, సహకరించుకున్నాయని ఆరోపించారు. బీఆర్?ఎస్?, బీజేపీ కలిసి 33 శాతం సీట్లను గెలుచుకున్నాయని పేర్కొన్నారు.

**87 శాసనసభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్? ఆధిక్యం**
'94 శాసనసభ నియోజకవర్గాల్లో పంచాయతీఎన్నికలుజరిగాయి. 87శాసనసభనియోజకవర్గాల్లోకాంగ్రెస్ఆధిక్యంసాధించింది .బీఆర్?ఎస్? 6 నియోజకవర్గాల్లో మెజార్టీ స్థానాలు సాధించింది. ముథోల్? నియోజకవర్గంలో బీజేపీ అధిక స్థానాలు గెలిచింది. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఇప్పుడు 21 నియోజకవర్గాల్లో ఆధిక్యం సాధించాం. రెండు ఉపఎన్నికల్లోనూ కాంగ్రెస్? స్పష్టమైన ఆధిక్యం సాధించాం. పేదలకు మేం అందిస్తున్న సంక్షేమ పథకాలే మా విజయానికి కారణం. సంక్షేమం, అభివ ృద్ధిని సమపాళ్లలో కొనసాగిస్తున్నాం. ఈ ఎన్నికల్లో ఎలాంటి అధికారిక దుర్వినియోగానికి ప్రభుత్వం పాల్పడలేదు. పూర్తిగా స్వేచ్ఛాయుత, ప్రజాస్వామ్య వాతావరణంలో ఎన్నికలు జరిగాయి.' అని సీఎం రేవంత్?రెడ్డి అన్నారు.



**సొంత పార్టీ ఎమ్మెల్యేలనే తమవారు కాదంటున్నారు**
స్పీకర్? నిర?యంపై బీఆర్?ఎస్? నేతల మాటలు వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమేనని సీఎం రేవంత్?రెడ్డి అన్నారు. రాజ్యాంగంపై అవగాహన లేనట్లుగా బీఆర్?ఎస్? నేతలు మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలనే తమవారు కాదని బీఆర్?ఎస్? నేతలు అనటం హాస్యాస్పదమని అన్నారు. ప్రధాని మార్పు గురించి నాకు ఎలాంటి సమాచారం లేదని చెప్పారు.

**గాంధీ పేరును తొలగించడం దారుణం**
ఉపాధి హామీ పథకానికి మహాత్మాగాంధీ పేరును తొలగించటం దారుణమని సీఎం రేవంత్?రెడ్డి ఆగ్రహించారు. కేంద్రంలోని బీజేపీ రాహుల్?గాంధీపై కోపంతో రాజకీయం చేస్తోందని ధ్వజమెత్తారు. గాంధీ అనే పేరు ఎక్కడా కనిపించకూడదని కేంద్రంలోని బీజేపీ దురాలోచన అని విమర్శించారు. 2029 ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు వస్తాయని, ఆ ఎన్నికల్లో కాంగ్రెస్? 2/3 వంతు సీట్లు, బీఆర్?ఎస్?-బీజేపీకి కలిపి 1/3 వంతు సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. బీఆర్?ఎస్?, బీజేపీ మధ్య అవగాహన భవిష్యత్? పొత్తుకు ఇదే నిదర్శనమని సీఎం రేవంత్?రెడ్డి తెలిపారు.

**అసెంబ్లీలో కేసీఆర్‌తో చర్చకు సిద్ధం**
కేసీఆర్? క్రియాశీల రాజకీయాల్లో ఉన్నప్పుడే ఓడించి అధికారంలోకి వచ్చామని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. గజ్వేల్? నియోజకవర్గంలో మెజార్టీ గ్రామపంచాయతీలుగెలిచామన్నారు. కేసీఆర్? క్రియాశీల రాజకీయాల్లో లేరని గజ్వేల్? ప్రజలు తీర్పు ఇచ్చారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన్ని గజ్వేల్? నియోజకవర్గ ప్రజలు తిరస్కరించారని చెప్పారు. ప్రాజెక్టులపై అసెంబ్లీలో కేసీఆర్?తో చర్చకు సిద్ధమని సవాల్? విసిరారు. క ృష్ణా?, గోదావరి జలాలపై పూర్తి వివరాలతో కేసీఆర్? అసెంబ్లీకి రావాలన్నారు. క ృష్ణా? జాల్లో 299 టీఎంసీలకే ఒప్పుకుని సంతకం పెట్టిందెవరో ప్రజలకు తెలుసు అని అన్నారు. క ృష్ణా? బేసిన్?లో ఒక్క ప్రాజెక్టుకూ కేసీఆర్? అనుమతులు సాధించలేదన్నారు.
ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై అసెంబ్లీలో చర్చిస్తాం మున్సిపాలిటీ,ఎన్నికలపైనా త్వరలో అసెంబ్లీలో ప్రతిపక్షాలతో చర్చించి నిర?యం తీసుకుంటాం. రిజర్వేషన్ల అంశాన్ని కూడా సభలో చర్చించి ముందుకెళ్తాం. కేటీఆర్? కాంగ్రెస్? గురించి కాకుండా హరీశ్?రావు గురించి ఆలోచిస్తున్నారని దుయ్యబట్టారు. హరీశ్?రావు తన వెనకాల తవ్వుతున్నారని కేటీఆర్? ఆలోచిస్తున్నారని ఆరోపించారు. కేటీఆర్? వర్కింగ్? ప్రెసిడెంట్? అయ్యాక అన్ని ఎన్నికల్లోనూ ఆ పార్టీ ఓడిపోయిందని గుర్తు చేశారు. కేటీఆర్?ను తప్పించాలని హరీశ్?రావు వర్గం ఇప్పటికే ప్రచారం చేస్తోందన్నారు. కేటీఆర్? నాయకత్వాన్ని మార్చాలని హరీశ్?రావు ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. హరీశ్?రావు ప్రయత్నాన్ని తిప్పి కొట్టేందుకే కేటీఆర్? పర్యటనలు చేస్తున్నారని సీఎం రేవంత్?రెడ్డి తెలిపారు.

## రూ.లక్షకు కొని రూ.5 లక్షలకు అమ్మకం

- పిల్లలను విక్రయిస్తున్న ముఠా అరెస్టు

**టి మీడియా,డిసెంబర్ 18 , విజయవాడ :**
పిల్లలను విక్రయిస్తున్న ముఠాలో ప్రధాన నిందితురాలు బలగం సరోజినీతో సహా మరో నలుగురిని అరెస్టు చేశామని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు తెలిపారు. నిందితుల నుంచి ఆరుగురు పిల్లలను రక్షించామన్నారు. పిల్లలను దిల్లీ నుంచి రూ.లక్ష రూపాయలకు కొని రూ.5 లక్షలకు విక్రయిస్తున్నట్లు చెప్పారు. మార్చి 1న విజయవాడలో ఈ ముఠాను అరెస్టు చేయగా ఇప్పటివరకు పిల్లల విక్రయం కేసులో 10 మందిని అరెస్టు చేసినట్లు సీపీ వెల్లడించారు. సరోజినీతో పాటు షేక్ ఫరీనా అనే వ్యక్తి ముఠాలో ఉన్నట్లు ఇద్దరిపై పీడీ యాక్ట్ నమోదు చేయనున్నట్లు సీపీ తెలిపారు.ముంబై నుంచి ముగ్గురు వ్యక్తుల ద్వారా లక్ష రూపాయలకు సరోజిని కొని ఇక్కడ అమ్ముతోందని తెలిపారు.



ఆరుగురు శిశువులను విక్రయించిన క్రమంలో పోలీసులు చాకచక్యంగా ముఠాలోని సభ్యులను పట్టుకున్నారు. పిల్లలను అమ్మేందుకు ప్రయత్నిస్తున్నట్లు వచ్చిన పక్కా సమాచారంతో పోలీసులు తనిఖీలు జరిపారు. ఆరుగురు చిన్నారులను అక్రమార్కుల చేతుల్లో నుంచి క్షేమంగా కాపాడారు. ఈ ముఠాపై మొత్తం 3 కేసులు నమోదు చేసినట్లు సీపీ వెల్లడించారు.

**గతంలో...**ఉత్తరాది రాష్ట్రాల నుంచి శిశువులను తీసుకొచ్చి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. మాతృశోకాన్ని మిగులుస్తోన్న ఈ ముఠా మూలాలను వెలికితీసేందుకు విజయవాడ పోలీసు కమిషనర్ ఎస్.వి రాజశేఖర్‌బాబు ప్రత్యేక బృందాలతో ఏర్పాటు చేశారు. విక్రయించిన నలుగురు శిశువులను కూడా త్వరిగతిన కాపాడేందుకు బృందాలు అప్పట్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి.దిల్లీ, అహ్మదాబాద్ తదితర ప్రాంతాల నుంచి పిల్లలను తీసుకు వచ్చి విక్రయిస్తూ ఈ ముఠా కార్యకలాపాలు సాగిస్తోంది. ఇప్పటికే సరోజిని 19 మందిని విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. రాచకొండ పోలీసు కమిషనరేట్, ముంబైలలో ఆమెపై పలు పోలీసు కేసులు ఉన్నాయి. ఈమెకు 17 మంది వరకు సహాయం చేస్తున్నట్లు సమాచారం ఉందని విజయవాడ సీపీ రాజశేఖర్?బాబు పేర్కొన్నారు. ఈ ముఠాలోని కీలక వ్యక్తులను గుర్తించేందుకు, ఇతర రాష్ట్రాల పోలీసుల సహకారం కూడా తీసుకుంటామని వెల్లడించారు. సరోజినిపై పీడీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శిశువులను విక్రయించిన వారే కాకుండా కొనుగోలు చేసిన వారి పైనా కేసులు తప్పవని ఆయన స్పష్టం చేశారు.బలగం సరోజిని వయసు 31 ఏళ్లు. 7వ తరగతి వరకు చదువుకుంది. ఇప్పటికే శిశు విక్రయ కేసులో అరెస్టు అయి జైలుకెళ్లి వచ్చింది. అయినా ఆమె తన నేరప్రవృత్తిని మార్చుకోలేదు. తనకు ఇద్దరు పిల్లలు ఉన్నప్పటికీ శిశు విక్రయాల ద్వారా వారి మాతృమూర్తులకు గర్భశోకం కలిగించడం తీవ్రమైన నేరంగా భావిస్తున్నట్లు విజయవాడ పోలీసులు తెలిపారు.

## రూ.42 వేల కన్నా తక్కువ జీతం

- ఉంటే ఈఎస్ఐకి అర్హులే
- కొత్తగా కార్మిక శాఖ నిబంధనలు

**టి మీడియా,డిసెంబర్ 18 , ఢిల్లీ బ్యూరో :** కార్మికులకు శుభవార్త! కొత్తగా అమల్లోకి వచ్చిన సామాజిక భద్రత కోడ్‌లో వేతన వివరణను కేంద్ర ప్రభుత్వం మార్చడంతో భారీసంఖ్యలో కార్మికులు ఈఎస్ఐసీ (కార్మిక రాజ్య బీమా సంస్థ) వైద్యసేవల కిందకు రానున్నారు. నిబంధనలకు అనుగుణంగా రూ.42 వేల కన్నా తక్కువ వేతనం పొందుతున్న కార్మికులు కూడా బీమా వైద్య సేవలు పొందే అవకాశాలున్నాయి. ఇప్పటి వరకు మూలవేతనం, డీఏ, మొదలగు అలవెన్సులన్నీ కలిపి నెలకు వేతనం రూ.21 వేల లోపు ఉంటే ఈఎస్?ఐసీలోకి వచ్చేవారు. ఇక నుంచి మూలవేతనం, డీఏ కలిపి రూ.21 వేలలోపు ఉంటే అర్హులవుతారు.కార్మికులకు ఇచ్చే వేతనాల వివరణపై ఇటీవల ఈఎస్ఐసీ కేంద్ర కార్యాలయం ఆదేశాలు జారీచేసింది. కొత్త వేతన వివరణల ఆధారంగా ఈఎస్?ఐసీ సేవలు లభించని కార్మికులను బీమా వైద్యసేవల పరిధిలోకి తీసుకురావాలని ప్రాంతీయ సంచాలకులకు ఆదేశాలిచ్చారు. కొత్త వేతన వివరణపై యాజమాన్యాలకు అవగాహన కల్పించాలని స్పష్టంచేశారు. కొన్ని సంస్థల్లో ఈపీఎఫ్ పరిధిలోకి వచ్చే ఉద్యోగుల సంఖ్య ఎక్కువ. బీమా వైద్యసేవల పరిధిలోకి వచ్చేవారి సంఖ్య తక్కువ. వారందరనీ ఈఎస్ఐ పరిధిలోకి తీసుకురావాలని సూచించారు.చట్టంలోని సెక్షన్ 2(88)ప్రకారం : ఇంటిఅద్దె, గ్రాట్యూటీ, ఈపీఎఫ్, బోనస్?, ట్రావెలింగ్ అలవెన్సు, ?ఓవర్? టైం అలవెన్సు, ప్రత్యేక చెల్లింపులు, ఉద్యోగులకు ఇచ్చే కమీషన్లు, పదవీ విరమణ ప్రోత్సాహకం కాకుండా మిగతావన్నీ చెల్లించే వేతనంలో సగానికన్నా ఎక్కువగా ఉండకూడదు. ఒకవేళ ఇవన్నీ 50 శాతం ఎక్కువగా ఉంటే ఆ ఎక్కువ మొత్తాన్ని వేతనంలో కలుపుతారు. అలవెన్సులు మొత్తం వేతనంలో 50 శాతానికి మించకూడదు.ఉద్యోగులకు కమీషన్లు, పదవీ విరమణ, గ్రాట్యుటీ ప్రోత్సాహక వేతన లెక్కింపులోకి

మిగతా 3లో..

# హైదరాబాద్‌లో తలదాచుకున్న సీఈవో శివాని



### అజ్ఞాతంలోకి కీలక సూత్రధారులు

**టి మీడియా,డిసెంబర్ 18 , విస్సన్న :**

జీవితాన్ని అందంగా మారుస్తామని నమ్మబలికారు. తీరా ఇప్పుడు బోర్డు తిప్పేసి అమాయకుల జీవితాల్లో నిప్పులు పోశారు. ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట కేంద్రంగా సాగిన 'లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్' సంస్థ మోసం బట్టబయలైంది. అధిక వడ్డీలు ఇస్తామని ఆశచూపి, అందినకాడికి దండుకుని ఇప్పుడు ముఖం చాటేశారు. డిపాజిటర్ల ఒత్తిడి తట్టుకోలేక సంస్థ సీఈవో శివాని రాత్రికి రాత్రే పరారయ్యారు. ఆమె ప్రస్తుతం హైదరాబాద్‌లో తలదాచుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. బాధితుల ఫిర్యాదులతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పరారీలో ఉన్న వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

**హైదరాబాద్‌లో షెల్టర్**

సంస్థ సీఈవోగా వ్యవహరిస్తున్న శివానిపై ప్రస్తుతం తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. డిపాజిటర్లు డబ్బుల కోసం ఇంటి మీదకు వస్తుండటంతో ఆమె భయపడిపోయారు. ఎవరికీ కనిపించకుండా అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ఆమె హైదరాబాద్‌లో తలదాచుకున్నట్లు సమాచారం. ఈమె ఆచూకీ కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. మరోవైపు శివాని తండ్రి గోవిందరావును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది.

**అసలు కథ ఇదీ**

ఈ సంస్థ ఎంత మేర వసూళ్లు చేసిందన్న దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు దాదాపు 1,200 మంది నుంచి ఈ సంస్థ డిపాజిట్లు సేకరించింది. ఇందులో ఎంత మందికి తిరిగి చెల్లించారు? ఇంకా ఎంత బాకీ ఉంది? అనే లెక్కలు తీస్తున్నారు. సంస్థలో పనిచేసిన కొందరు ఉద్యోగులను స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారు. వారి నుంచి ప్రాథమికంగా కీలక సమాచారాన్ని రాబట్టినట్లు తెలిసింది.

**ఠాణాకు బాధితుల క్యూ**

మోసపోయామని గ్రహించిన బాధితులు లబోదిబోమంటున్నారు. విస్సన్నపేట పోలీస్ స్టేషన్‌కు బాధితులు పోటెత్తుతున్నారు. కేవలం విస్సన్నపేట నుంచే కాకుండా విజయవాడ, ఏలూరు, నంద్యాల వంటి దూర ప్రాంతాల నుంచి కూడా బాధితులు తరలివస్తున్నారు. బుధవారం కూడా పలువురు బాధితులు స్టేషన్‌కు వచ్చి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఇప్పటివరకు సుమారు 20 మందికి పైగా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

**ఫిర్యాదు చేస్తే కేసులు పెడతాం**

మరోవైపు ఈ కేసులో కొత్త కోణం వెలుగులోకి వచ్చింది. రెడ్డిగూడెం మండలం మద్దులపర్వలో ఏజెంట్ల దారుణాలు బయటపడుతున్నాయి. తమపై పోలీసులకు ఫిర్యాదు చేయొద్దని బాధితులను ఏజెంట్లు భయపెడుతున్నారు. సంస్థ స్థాపకుడైన దుర్గాప్రసాద్ గతంలో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. 'మీరు గనక పోలీసులకు ఫిర్యాదు చేస్తే, డిపాజిటర్ల ఒత్తిడి వల్లే దుర్గాప్రసాద్ చనిపోయాడని చెబుతాం. మీ అందరిపై ఆయన కుటుంబ సభ్యులతో కేసులు పెట్టిస్తాం' అని బెదిరిస్తున్నట్లు బాధితులు వాపోతున్నారు. ఈ బెదిరింపులకు భయపడి చాలామంది బాధితులు ముందుకు రావడం లేదు.

**కూలీలే టార్గెట్**

ఈ సంస్థ ప్రధానంగా పేద, మధ్య తరగతి వర్గాలనే లక్ష్యంగా చేసుకుంది. ఆటో కార్మికులు, చేతి వృత్తిదారులు, వ్యవసాయ కూలీలు, చిరు వ్యాపారుల నుంచి పెద్ద ఎత్తున డబ్బు వసూలు చేశారు. డ్వాక్రా సంఘాల మహిళలు కూడా ఇందులో బాధితులుగా ఉన్నారు. ఇంటి నిర్మాణం కోసమో, పిల్లల చదువుల కోసమో దాచుకున్న సొమ్మును వీరు అధిక వడ్డీ ఆశతో ఈ సంస్థలో పెట్టారు. ఇప్పుడు అసలుకే ఎసరు రావడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

"ఇంటి నిర్మాణం కోసం కూడబెట్టిన డబ్బుకు, అధిక వడ్డీ వస్తుందని ఆశపడ్డాం. కష్టపడి సంపాదించిన రూ. 2 లక్షలు ఈ సంస్థలో కట్టాను. మొదట్లో నమ్మించడానికి వరుసగా మూడు నెలలు డబ్బులు ఇచ్చారు. మొత్తంగా రూ. 60 వేల వరకు తిరిగిచ్చారు. ఇంకా నాకు రూ. 1.40 లక్షలు రావాల్సి ఉంది. ఏప్రిల్ నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు. ఆఫీసు చుట్టూ తిరిగితే సమాధానం లేదు. ఇప్పుడు ఆరా తీస్తే ఆఫీసు మూసేసి పారిపోయారని తెలిసింది. పోలీసులు స్పందించి మా సొమ్ము మాకు ఇప్పించాలి." – మారేశ్వరమ్మ, బాధితురాలు (మద్దులపర్వ)



## రెండు గంటలకు బాంబు పేలుతుంది

- నాంపల్లి సీబీఐ కోర్టుకు బెదిరింపు

**టి మీడియా,డిసెంబర్ 18 , హైదరాబాద్:**

హైదరాబాద్ నగరంలోని నాంపల్లి సీబీఐ కోర్టుకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. మధ్యాహ్నం రెండు గంటలకు కోర్టు ప్రాంగణంలో బాంబు పేలుతుందని ఆ సందేశంలో పేర్కొన్నారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది, న్యాయవాదులను కోర్టు నుంచి బయటకు పంపించి, బాంబు నిర్వీర్య దళాలతో తనిఖీలు చేపట్టారు.కోర్టు లోపల, పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చిన ఈ బెదిరింపు సందేశంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కోర్టు ప్రాంగణంలో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. బెదిరింపులకు పాల్పడిన వారిని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

# ఇంటింటికి తిరిగి సర్వే

- డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అనిత




**టి మీడియా,డిసెంబర్ 18 , మంచిర్యాల:**

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఇంటింటికి తిరిగి సర్వే చేపడుతున్నట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత తెలిపారు. గురువారం మంచిర్యాల పట్టణంలోని ఆనంద నిలయం వృద్ధుల ఆశ్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్ తో కలిసి జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో కుష్టు వ్యాధి సర్వే కార్యక్రమాన్ని ఈ నెల 31 వరకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది జిల్లాలో ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహిస్తున్నారన్నారు.ముఖ్యంగా కుష్టు వ్యాధి మైకోబాక్టీరియం లెప్ట్ అని బ్యాక్టీరియా వల్ల వచ్చే అతి సామాన్యమైన వ్యాధి ఇది అని, చర్మానికి, నరాలకు సోకుతుందనీ, ఇది చాలా నెమ్మదిగా పెరిగి వ్యాధి లక్షణాలు బైర్గతం కావడానికి మూడు నుంచి ఐదు సంవత్సరాల వరకు సమయం పడుతుందనీ, కుష్టు వ్యాధి ఎవరికైనా రావచ్చుననీ, వ్యాధి రోగులు సామాజిక జీవితం గడపవచ్చునన్నారు. ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా అంగవైకల్యం నుంచి దూరం చేయవచ్చుననీ, ప్రజలందరూ గుర్తుంచుకోవాలని, ఎవరికైనా సహజ చర్మపు రంగు కంటే తక్కువ లేదా ఎరుపు రంగు రాయి రంగు కలిగిన మచ్చలు, మచ్చలపైన స్పర్శ ఉండదు, నొప్పి ఉండదు కావున ఆశ, ఆరోగ్య కార్యకర్తలకు చూయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జనరల్ సెక్రెటరీ మహేందర్, సత్యపాల్ రెడ్డి, రాజీవ్ నగర్ వైద్యాధికారీ, డిపిఎంవో రాఘవయ్య, సిహెచ్వోలు వెంకటేశ్వర్లు, నాందేవ్, డెమో బుక్క వెంకటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు ఎదురుగాలి

- ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**టి మీడియా,డిసెంబర్ 18 , శివ్వంపేట :**

నర్సాపూర్నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూల పరిస్థితులు లేవని, స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోందని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలోని గోమారం గ్రామంలో ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా ప్రజలు తమతో మాట్లాడిన తీరు చూస్తే, కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని వారు మరచిపోలేదని ఆమె అన్నారు.నియోజకవర్గవ్యాప్తంగా సుమారు 30 స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు కేవలం 50 ఓట్ల తేడాతో ఓడిపోవడం వెనుక అంతర్గత కారణాలు ఉన్నాయని, తమ పార్టీలోనే కొందరు డబుల్ నామినేషన్లు వేసి పోటీ చేయడం వల్ల నష్టం జరిగిందని వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు పోలీసుల అండతో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ కార్యకర్తలను, ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారని విమర్శించారు. ఈ అరాచకాల కారణంగానే కొన్ని కీలక సీట్లు చేజారాయని, భయాందోళన వాతావరణంలోనే కాంగ్రెస్ కొద్దిపాటి స్థానాలు సాధించిందని పేర్కొన్నారు.కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులే దొరకని పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు పోలీసుల సహకారంతో దాడులు, బెదిరింపులు జరగడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా అభివర్ణించారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో వ్యవహరిస్తే తాము మౌనంగా ఉండబోమని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ



క్రమశిక్షణకు, పోరాటాలకు ప్రతీక అని, కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ ప్రజల పక్షాన నిలబడతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకున్న విధానాలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పారని, ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీ భేదం లేకుండా సహాయం చేస్తామని భరోసా ఇచ్చారు.అంతకుముందు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణ గౌడ్ మాట్లాడుతూ శివ్వంపేట మండలంలో పార్టీకి అధిక స్థానాలు దక్కేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, సీనియర్ నాయకులు సింగయపల్లి గోపి సహా కార్యకర్తలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## తిరుమలలో తమిళనాడు భక్తుల అత్యుత్సాహం

**టి మీడియా,డిసెంబర్ 18 , తిరుమల:**




తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట తమిళనాడుకు చెందిన కొందరు భక్తులు అత్యుత్సాహం ప్రదర్శించారు. అన్నాడీఎంకే పోస్టర్లను ప్రదర్శిస్తూ వీడియో చిత్రీకరించారు. సోషల్ మీడియాలో ఇది వైరల్‌గా మారింది. తిరుమల కొండపై రాజకీయ ప్రచారాలు, పార్టీల గుర్తులు ప్రదర్శించడంపై నిషేధం ఉంది. నిబంధనలకు విరుద్ధంగా తమిళనాడు భక్తులు ప్రవర్తించడంపై తితిదే స్పందించింది. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తితిదే సీపీఆర్వో ఓ ప్రకటనలో తెలిపారు.

## తిరుపతి-మచిలీపట్నంకు రెండు ప్రత్యేక రైలు

**టి మీడియా,డిసెంబర్ 18 , అమరావతి :**



క్రిస్టమస్ పండగ సందర్భంగా ప్రయాణికుల రద్దీ, నేపథ్యంలో నేడు రేపు నగరానికి రెండు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది, ఈ రైళ్లు తిరుపతి నుంచి కాచిగూడకు, మచిలీపట్నం నుంచి ఉమ్దానగర్‌కు మధ్య నడుస్తాయని తెలిపారు. ప్రత్యేక రైలు (07296 నెంబర్) శుక్రవారం రాత్రి 7.40గంటలకు తిరుపతిలో బయల్దేరి రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, బాపట్ల, తెనాలి, గుంటూరు, మిర్యాలగూడ, నల్గొండ, చర్లపల్లి, మల్కాజిగిరి మీదుగా శనివారం ఉదయం 9.30 గంటలకు కాచిగూడ స్టేషన్‌కు చేరుకుంటుంది. మరో ప్రత్యేక రైలు (07297 నెంబర్) గురువారం రాత్రి 9.15 గంటలకు మచిలీ పట్నం నుంచి బయలుదేరి గుడివాడ, విజయవాడ, గుంటూరు, మిర్యాలగూడ, నల్గొండ, చర్లపల్లి, మల్కాజిగిరి, కాచిగూడ స్టేషన్ల మీదుగా శుక్రవారం ఉదయం 9.45 గంటలకు ఉమ్దానగర్ స్టేషన్‌కు చేరుకుంటుందని సీపీఆర్వో శ్రీధర్ తెలిపారు.

## పత్తిచేనులోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు

**టి మీడియా,డిసెంబర్ 18 , కుమ్రంభీం ఆసిఫాబాద్:**



జిల్లాలో ఓ ఆర్టీసీ బస్సు అదుపు తప్పి పత్తిచేనులోకి దూసుకెళ్లిన ఘటన గురువారం తెల్లవారుజామున జరిగింది. కెరమెరి మండలం పరాంధోలి గ్రామం సమీపంలోని ఘాట్ రోడ్డుపై బ్రేకులు ఫెయిల్ టీజీఆర్టీసీ బస్సు పత్తి చేనులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఒక మహిళా ప్రయాణికురాలికి తీవ్ర గాయాలు కాగా, మరో 29 మందికి స్వల్ప గాయాలయ్యాయి. పరంధోలి గ్రామం నుండి ఆదిలాబాద్ వెళ్తున్న బస్సు వాలుగా ఉన్న ప్రదేశంలోకి రాగానే బ్రేకులు ఫెయిలైనట్లు గమనించిన డ్రైవర్ సమయస్ఫూర్తితో బస్సును పత్తి చేనులోకి మళ్లించి పెద్ద ప్రమాదాన్ని నివారించాడు. గాయపడిన ప్రయాణికులను ఆదిలాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్) ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో బస్సులో సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో టీజీఆర్టీసీ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

**టి మీడియా,డిసెంబర్ 18 , సుక్మా:**



ఛత్తీస్‌గఢ్‌లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. సుక్మా జిల్లా గొల్లపల్లి అటవీప్రాంతంలో చోటుచేసుకున్న ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. మృతులను మావోయిస్టు పార్టీ కిష్టారం ఏరియా కమిటీకి చెందినవారిగా గుర్తించారు. మృతి చెందిన వారిలో మడ్వి జోగ, సోడి బండి, నుప్పో భజ్జీ ఉన్నారు. ఎస్పీ కిరణ్ చవాన్ ఈ ఘటనను ధ్రువీకరించారు. గొల్లపల్లి ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలు కొనసాగుతున్నాయనే సమాచారం ఆధారంగా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. అటవీ పర్వత ప్రాంతాన్ని డీఆర్జీ సిబ్బంది చుట్టుముట్టారు. ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు, అనేకమంది మావోయిస్టులు గాయపడినట్లు సమాచారం.

# దుర్గమ్మ గుడిలో 'నో క్యాష్

### అంతా డిజిటల్ మయం

**టి మీడియా,డిసెంబర్ 18 , విజయవాడ :**

బెజవాడ కనకదుర్గమ్మ దర్శనానికి వెళ్తున్నారా? అయితే మీ జేబులో పర్సు ఉన్నా లేకపోయినా పర్లేదు కానీ మీ చేతిలో స్మార్ట్ ఫోన్ ఉందో లేదో ఒక్కసారి చూసుకోండి. ఎందుకంటే ఇంద్రకీలాద్రిపై ఇక 'నగదు' లావాదేవీలకు కాలం చెల్లింది. అమ్మవారి సన్నిధిలో అంతా 'డిజిటల్' మయమే కాబోతోంది. దర్శన టికెట్ మొదలుకొని, లడ్డూ ప్రసాదం వరకు, తలనీలాలు సమర్పించడం నుంచి విరాళాల వరకు ప్రతిదీ ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి. ఈ మేరకు ఆలయ యంత్రాంగం నిర్ణయం తీసుకుంది. సాంకేతికతను జోడించి భక్తులకు మరింత పారదర్శకమైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టింది.

**మొత్తం ఆన్‌లైన్ సేవలే**

విజయవాడ దుర్గగుడిలో ఇకపై సేవలను పూర్తిగా డిజిటల్ రూపంలోకి మారుస్తున్నారు. క్యూ లైన్లలో నిలబడి, చిల్లర కోసం వెతుక్కునే ఇబ్బంది ఇక ఉండదు. దర్శనం టికెట్లు, ప్రత్యేక పూజలు, ఆర్జిత సేవలు (ప్రత్యక్ష, పరోక్ష) అన్నీ ఆన్‌లైన్‌లోనే బుక్ చేసుకోవాలి. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు వసతి గదుల కోసం కూడా డిజిటల్ పేమెంట్ చేయాల్సిందే. చివరకు కేశఖండన (తలనీలాలు) టికెట్లు, లడ్డూ ప్రసాదం కౌంటర్ల వద్ద కూడా డిజిటల్ చెల్లింపులే జరగబోతున్నాయి. హుండీ కాకుండా, ఆలయానికి ప్రత్యేకంగా ఇచ్చే విరాళాలను కూడా ఇకపై ఆన్‌లైన్ ద్వారానే స్వీకరిస్తారు.

**అక్రమాలకు చెక్, చేతివాటం ఇక చెల్లదు**



ఈ డిజిటల్ నిర్ణయం వెనుక ప్రభుత్వం బలమైన లక్ష్యాన్ని పెట్టుకుంది. టికెట్ల విక్రయాల్లో ఇప్పటివరకు జరుగుతున్న చిన్నచిన్న అవకతవకలకు అడ్డుకట్ట వేయడమే దీని ప్రధాన ఉద్దేశం. కౌంటర్ల వద్ద భౌతికంగా టికెట్లు ఇస్తుండటంతో, అక్కడక్కడా సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. లెక్కల్లో తేడాలు రాకుండా, ప్రతి రూపాయి దేవస్థానానికి చేరేలా ఈ ప్లాన్ వేశారు. డిజిటల్ విధానంతో పూర్తి పారదర్శకత వస్తుందని అధికారులు భావిస్తున్నారు.

**ఆలయాలకు ర్యాంకులు**

రాష్ట్రంలోని దేవాలయాల్లో డిజిటల్ చెల్లింపులను పెంచాలని ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15 ప్రధాన దేవాలయాలకు ప్రత్యేక లక్ష్యాలను నిర్దేశించింది. ప్రతిరోజూ ఏ ఆలయంలో ఎన్ని ఆన్‌లైన్ లావాదేవీలు జరిగాయనే దానిపై ర్యాంకులు ఇస్తున్నారు. ఈ పోటీలో దేవాలయాలు పోటాపోటీగా పని చేస్తున్నాయి. ఇప్పటికే శ్రీశైలం, కాణిపాకం ఆలయాల్లో ఈ విధానం విజయవంతంగా అమలవుతోంది.

**రేసులో శ్రీశైలం ఫస్ట్, బెజవాడ సెకండ్**

ప్రభుత్వం తాజాగా బుధవారం విడుదల చేసిన ర్యాంకుల్లో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. అత్యధిక డిజిటల్ లావాదేవీలతో శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయం రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం రెండో స్థానాన్ని దక్కించుకుంది. బుధవారం ఒక్కరోజే దుర్గగుడిలో ఏకంగా 947 ఆన్‌లైన్ టికెట్లు విక్రయించారు.

**వాట్సాప్‌లో హాయ్ చెబితే చాలు**

సాంకేతికత తెలియని వారు ఇబ్బంది పడకుండా బుకింగ్ ప్రక్రియను చాలా సులభతరం చేశారు. భక్తులు తమకు నచ్చిన పేమెంట్ ఆప్షన్ ఎంచుకోవచ్చు. ఫోన్ పే, గూగుల్ పే వంటి అన్ని రకాల యూపీఐ సేవలు అందుబాటులో ఉంటాయి. ప్రత్యేకంగా 'వాట్సాప్' ద్వారా టికెట్లు బుక్ చేసుకునే సదుపాయం కల్పించారు. 'మనమిత్ర' పేరుతో వాట్సాప్ సేవలను అందుబాటులోకి తెచ్చారు.

**టికెట్లు బుక్ చేసుకోవడం ఎలా:**

భక్తులు ఇంటి వద్ద నుంచే ఈ కింది మార్గాల ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చని ఆలయ ఈవో శీనానాయక్ సూచించారు.

**వెబ్‌సైట్లు:**www.kanakadurgamma.org 'www.aptemples.ap.gov.in

మొబైల్ యాప్: కనకదుర్గమ్మ ఆలయ అధికారిక యాప్ ద్వారా

**వాట్సాప్ సేవ:** 9552300009 నంబర్‌కు మెసేజ్ చేయడం ద్వారా



## పి.హెచ్.సి తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**టీ మీడియా, డిసెంబర్ 18, దేవరకద్ర:**

దేవరకద్ర మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పి.హెచ్.సి) జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో పి.హెచ్.సి ఆవరణ పరిశుభ్రత, రోగులకు అందుతున్న సౌకర్యాలు, గర్భిణీ మహిళల ఆరోగ్య సంరక్షణపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు.ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతను మరింత మెరుగుపర్చాలని ఆమె ఆదేశించారు. దేవరకద్ర పి.హెచ్.సి నీ ఒక ఆదర్శ ఆరోగ్య కేంద్రం(మోడల్ పి. హెచ్. సి)గా తీర్చిదిద్దాలని, ఆదేశించారు. గర్భిణీ మహిళలతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, హిమోగ్లోబిన్ శాతం, నెలనెలా జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలు అడిగి తెలుసుకున్నారు. హిమోగ్లోబిన్ తగ్గితే వచ్చే సమస్యలను వివరించి, పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న గుడ్లు, పోషకాహారం సక్రమంగా వినియోగించుకోవాలని, ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకోవాలని గర్భిణీ మహిళలకు కలెక్టర్ సూచించారు.అక్కడున్న వైద్య అధికారి (మెడికల్ ఆఫీసర్)తో మాట్లాడి ప్రతి నెల పి. హెచ్ సీ. లో జరుగుతున్న డెలివరీల సంఖ్య, ప్రతిరోజు ఎంత మంది అవుట్ పేషెంట్లు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శిస్తున్నరూ, మందుల కొరత ఎమైనా ఉందా, తదితర వివరాలు అడిగి తెలుసుకన్నారు. తదనంతరం లేబర్ రూమ్‌ను పరిశీలించి అక్కడ అందుతున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ తో పాటు పి. హెచ్.సి. వైద్య అధికారి డా. శరత్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గంలో వివాదాల పరిష్కారం

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**టీ మీడియా, డిసెంబర్ 18, పెద్దపల్లి:**




ఈ నెల 21వ తేదీ ఆదివారం నిర్వహించబడనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ,లోక్ అదాలత్ ద్వారా వివాదాలు శాంతియుతంగా, రాజీ మార్గంలో పరిష్కారమవుతాయన్నారు. రాజీకి అనువైన క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన, కుటుంబపరమైన మరియు వైవాహిక కేసులు, బ్యాంకు బకాయిల వసూలు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్, వంటి కేసుల్లో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా చర్చించుకుని రాజీకి రావచ్చు. రాజీయే రాజమార్గం"చిన్న చిన్న తగాదాల కారణంగా కోర్టు చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేయవద్దు. జుడీషియల్ శాఖ అందించిన ఈ అవకాశం ద్వారా ఇరుపక్షాలు శాంతియుత పరిష్కారం పొందాలి" అని కమిషనర్ సూచించారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు మరియు పోలీస్ సిబ్బందికి సరైన మార్గదర్శకాలు ఇచ్చి, రాజీ పడదగిన కేసులను గుర్తించాలి. ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి రాజీ సాధించే ప్రయత్నాలు చేయాలని కమిషనర్ సూచించారు. తమ కేసుల్లో రాజీ కావాలని కోరుకునే వ్యక్తులు సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. లోక్ అదాలత్ ద్వారా వివాదాలు త్వరితగతిన పరిష్కారమై బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు.


### లోక్ అదాలత్ గురించి ప్రజలకు సూచనలు

ఇరుపక్షాల సమ్మతితో మాత్రమే రాజీ సాధ్యం. లోక్ అదాలత్‌లో జరిగిన రాజీ చట్టపరంగా తుది తీర్పు గా పరిగణించబడుతుంది. ప్రతి కేసులో న్యాయమూర్తులు, న్యాయవాదులు, సోషల్ వర్కర్స్ సమన్వయంతో పరిష్కారం జరుగుతుంది. ప్రజలు, పోలీస్‌లు, న్యాయస్థానాలు కలిసికట్టుగా పనిచేస్తే, చిన్న వివాదాలు కూడా పెద్ద సమస్యలుగా మారకుండా ముందే పరిష్కరించవచ్చు," అని సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు.

# బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించిన కాంగ్రెస్

- గాంధీభవన్ వద్ద ఉద్రిక్తత

**టి మీడియా,డిసెంబర్ 18 , హైదరాబాద్ :**
నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్‌ను ఈడీ కేసులతో వేధిస్తున్నారని దీనికి ఏఐసీసీ దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునివ్వడంతో తెలంగాణ రాష్ట్రంలో పార్టీ శ్రేణులు ఆందోళనలు చేపట్టారు.



**భారీగా పోలీసు బలగాల మోహరింపు**
హైదరాబాద్‌లోని గాంధీ భవన్ నుంచి బీజేపీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లేందుకు కాంగ్రెస్ శ్రేణులు యత్నించాయి. గాంధీ భవన్ గేట్లు పోలీసులు మూసేశారు. దీంతో గాంధీ భవన్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులు అడ్డుకోవడంతో గాంధీ భవన్ గేటు ముందు కాంగ్రెస్ నేతలు బైఠాయించారు. దీంతో భారీగా పోలీసు బలగాలు మోహరించాయి. పలువురు నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ శ్రేణుల ఆందోళనతో గాంధీభవన్ వద్ద భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్, పార్టీ రాష్ట్రవ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్, సీనియర్ నేతలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

**రాజకీయంగా కక్ష సాధిస్తున్నారు**
నేషనల్ హెరాల్డ్ కేసులో గాంధీ కుటుంబాన్ని వేధిస్తున్నారని మహేశ్‌కుమార్ వివర్శించారు. సోనియా, రాహుల్‌గాంధీపై రాజకీయంగా కక్ష సాధిస్తున్నారని ఆరోపించారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు బీజేపీ కార్యాలయానికి వెళ్తున్నామని తెలిపారు.సోనియా గాంధీ వయస్సు చూడకుండా ఇబ్బందులు పెడుతున్నారు. ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పు మోదీకి చెంపపెట్టు లాంటిది. ఇప్పటికైనా మోదీ తన తప్పు తెలుసుకుని గాంధీ కుటుంబానికి క్షమాపణ చెప్పాలి. దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. శాంతియుతంగా బీజేపీ కార్యాలయం ముందు ధర్నా చేయాలని అనుకున్నాం."– మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ చీఫ్

**ప్రజలకు వాస్తవాలు తెలిచేస్తాం**
ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందని, నేషనల్ హెరాల్డ్ పేపర్ కేసు విషయంలో అదే జరిగిందని . రేపు కూడా అదే జరుగుతుందని రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్? అన్నారు. బీజేపీ పెడుతున్న అక్రమ కేసుల గురించి ప్రజలకు వాస్తవాలు చెప్తామని, గాంధీ కుటుంబంపై బీజేపీ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. గాంధీ పేరుని సైతం తొలిగిస్తుందని, న్యాయం గెలవడానికి సమయం పట్టొచ్చని, కానీ చివరికి గెలిచేది న్యాయమేనని వెల్లడించారు. నేషనల్ హెరాల్డ్ పేపర్ గురించి బీజేపీకి ఏమి తెలియదని, తమ మార్గమే అహింస మార్గం, అలాగే శాంతియుతంగా నిరసన చేసి ప్రజలకు వాస్తవాలు తెలిచేస్తామని వివరించారు.

**బీజేపీ కార్యకర్తలు అప్రమత్తం**
మరోవైపు కాంగ్రెస్ నేతల ర్యాలీతో బీజేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ శ్రేణుల ముట్టడి యత్నంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. బీజేపీ కార్యాలయానికి వెళ్లే మార్గంలో బారికేడ్లు పెట్టారు. కాంగ్రెస్ శ్రేణులు వస్తున్నాయనే సమాచారంతో బీజేపీ కార్యకర్తలు అప్రమత్తమయ్యారు. వారిని అడ్డుకునేందుకు భారీగా వచ్చాయి. బారికేడ్ల వైపు బీజేపీ కార్యకర్తలు కర్రలతో దూసుకెళ్లారు. దీంతో పలువురు నిరసనకారులను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు.

**కేంద్రానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు**
కేంద్ర రాజకీయ కక్షతోనే సోనియా, రాహుల్?ను వేధిస్తున్నారని కరీంనగర్‌లో నిరసనకు దిగిన నేతలు ఆరోపించారు. నగరంలోని కోర్టు చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళనకు దిగిన కార్యకర్తలను అక్కడ్నుంచి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కార్యాలయానికి ర్యాలీగా బయల్దేరిన క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో పాటు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో కేంద్రానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేశాయి. అటు బీజేపీ ఎంపీ కార్యాలయం వద్ద పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**కోడిగుడ్లు విసిరిన కాంగ్రెస్ శ్రేణులు**
నల్గొండలోని బీజేపీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నేతల నిరసనకు దిగారు. కాంగ్రెస్ అగ్రనేతలను కావాలనే ఈడీ వేధిస్తోందంటూ ఆరోపించారు. బీజేపీ కార్యాలయం వద్ద కోడిగుడ్లు విసిరిన కాంగ్రెస్ శ్రేణులు బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. డీసీసీ అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.

**కాంగ్రెస్ శ్రేణులపై బీజేపీ కార్యకర్తలు దాడి**
నిజామాబాద్?లోనూ ర్యాలీగా బయలుదేరిన కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. అరెస్టైన కాంగ్రెస్ శ్రేణులపై బీజేపీ కార్యకర్తలు దాడికి యత్నించారు. ప్రతీకార రాజకీయాల కోసం దర్యాప్తు సంస్థలను కేంద్రం వాడుకుంటోందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.

## గ్రామాభివృద్ధిలో సర్పంచులది కీలక పాత్ర

- మంత్రి వాకిటి శ్రీహరి

**టి మీడియా, డిసెంబర్ 18 ,ఆత్మకూర్ :**
మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు లో అత్యధిక స్థానాలు గెలుచుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మంత్రి.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసే దిశగా కార్యకర్తలు కృషి చేయాలి. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల సన్మాన సభ లో మంత్రి వాకిటి శ్రీహరి. ఆత్మకూరు మండలం లో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ సర్పంచ్ లను ఘనంగా సన్మానించారు పట్టణం లో ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సభ లో గెలిచిన అభ్యర్థులను అభినందించారు. గెలిచిన సర్పంచులకు ఉప సర్పంచులకు, వార్డు మెంబర్లకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.




ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ... భారతదేశంలో ప్రజల అభివృద్ధి కోసం ఖర్చు పెట్టే డబ్బుకు సంతకం చేసేది ఒకరు గవర్నర్ కాగా మరొకరు సర్పంచని మంత్రి అన్నారు. గ్రామ, రాష్ట్ర, దేశాభివృద్ధిలో సర్పంచులది కీలక పాత్ర అని మంత్రి తెలిపారు. గ్రామంలో జరిగే అభివృద్ధిలో సర్పంచులకు గురుతర భాధ్యత ఉంటుందన్నారు. ఊరి ప్రజలకు సేవ చేసే అవకాశం దేవుడు ఇచ్చిన గొప్ప వరం అని తెలిపారు. సర్పంచ్ పదవిని ఎవ్వరూ దుర్వినియోగం చేయొద్దని మంత్రి హితభోద చేశారు. నోరు బాగుంటే ఊరు బాగుంటుందని తెలిపారు. మీ గ్రామాలను అభివృద్ధి చేసుకొని ఊరి ప్రజల దగ్గర మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు ఎవరూ అధైర్య పడవద్దని, రాబోవు రోజుల్లో ప్రతీ ఒక్కరికీ అవకాశాలు వస్తాయని భరోసానిచ్చారు. రాజకీయాల్లో ఎత్తు పల్లాలు ఉంటాయాని, వాటిని ఆదిగమించి ముందుకు సాగాలని హితవు పలికారు. మా కుటుంబం లో ఎవ్వరూ పదవుల కోసం పాకులాడే వ్యక్తులం కాదని మంత్రి శ్రీహరి స్పష్టం చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే మక్తల్ నియోజకవర్గం లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో మన మక్తల్ నియోజకవర్గాన్ని మరింత ముందుకు తీసుకెళ్తానని మాటిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసే దిశగా కార్యకర్తలు పనిచేయాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. ఈ సభకు భారీగా కాంగ్రెస్ కొత్తగా గెలిచినా సర్పంచ్ లు ఉప సర్పంచిలు, వార్డ్ మెంబెర్స్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.ఈ కార్యక్రమం లో మంత్రి తో పాటు మక్తల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాతుళ్ళ, మండల నాయకులు పరమేష్, నల్లగొండ శ్రీను, తులసిరాజ్, అక్షర దామోదర్, గంగాధర్ వెంకట నర్సింహారావు, శ్రీను, అక్షర నాగేశ్వర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## క్యాంపు ఆఫీస్ లో అసమ్మతి మంటలు..?

- ఎమ్మెల్యే తీరుపై పెరిగిన అసమ్మతి
- సర్పంచుల సన్మానంలో రగడ

**టి మీడియా,డిసెంబర్ 18 ,బెల్లంపల్లి :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తీరుపై మరోసారి అసమ్మతి భగ్గుమన్నది. ఎమ్మెల్యే ప్రధాన అనుచర గణంపై పేరుకుపోయిన అసంత ృప్తి ఒక్కసారిగా బద్దలైంది. గురువారం బెల్లంపల్లి క్యాంపు కార్యాలయంలో ఆవరణలో నూతనంగా గెలిచిన కాంగ్రెస్ సర్పంచులకు సన్మానం చేశారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో ఈ సన్మానం జరిగింది. ఇక్కడ వరకు బాగానే ఉంది. తాండూరు మండలంలో ఎన్నికల సందర్భంలో తలెత్తిన గ్రూపు విబేధాలు సమావేశంలో భగ్గుమన్నాయి. ఆధిపత్య గొడవలు సమావేశాన్ని రసాభస చేశాయి. రెండు వర్గాల మధ్య తోపులాట జరిగి వేదికపై గందరగోళం నెలకొంది.సమావేశ వేదికపై రెండు వర్గాలు తోపులాటకు దిగడంతో ఎమ్మెల్యే గడ్డం వినోద్, డీసీసీ అధ్యక్షుడు రఘునాథ రెడ్డి ఒక్కసారిగా విస్మయానికి గురయ్యారు. రెండు వర్గాలను సముదాయించడానికి అక్కడ నాయకులు, కార్యకర్తలు నానా తంటాలు పడ్డారు. అందరి చొరవతో గొడవ సద్దు మనిగిపోయింది. రెండు వర్గాలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ జోక్యం చేసుకొని మందలించారు. గొడవలను సహించని హెచ్చరించారు. అభివ ృద్ధిలో పోటీపడాలి కానీ ఇలా గొడవలకు దిగితే ఊరుకోనన్నారు. గ్రూపుల ఆధిపత్యానికి సమావేశం వేదికగా మారింది. తాండూరు గ్రూపుల గొడవ సద్దుమణిగి పోయిన నేపథ్యంలో సమావేశం ముగిసిన కొద్ది క్షణంలోనే కొందరు లీడర్లు ఎమ్మెల్యే పీఏ పై తిరుగు బావుటను ఎగరవేశారు. ఈ సంఘటన క్యాంపు కార్యాలయంలో చోటుచేసుకున్నది.ఆ సమయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ సర్పంచుల సన్మాన వేదిక బడా ఉన్నారు. భీమిని, కన్నెపల్లి నేన్నెల, వేమనపల్లి మండలాలకు చెందిన సీనియర్ లీడర్లు కొందరు ఎమ్మెల్యే పీఏ పై తిట్ల దండకంతో విరుచుకుపడ్డారు. క్యాంపు ఆఫీస్ లో బిగ్గరగా అరుపులు, కేకలు వినిపించడంతో బయట ఉన్న కాంగ్రెస్ శ్రేణులు ఒక్కసారిగా ఉలిక్కిపడినంత పని అయింది. ఏమి జరుగుతున్నదో బయట ఉన్న కార్యకర్తలు క్యాంపు కార్యాలయంలోకి పరిగెత్తుకు వెళ్లారు. అక్కడ ఎమ్మెల్యే పీఏ పై తీవ్రస్థాయిలో భీమిని, కన్నెపల్లి వేమనపల్లి మండలాల లీడర్లు గొడవకు దిగారు. కాంగ్రెస్లో మొదటి నుంచి కనిపిస్తున్న అసమ్మతికి కారణమైన సీనియర్లకు ప్రాధాన్య లేకపోవడమే ఈ గొడవకు కారణంగా తెలుస్తోంది. ఎమ్మెల్యే పీఏ వ్యవహారం మళ్ళీ తెరపైకి వచ్చింది. పీఏ ల కనుసన్నల్లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ పనితీరు పై కాంగ్రెస్లో నెలకొన్న అసంత ృప్తి మరోసారి గుప్పుమన్నది.ఎమ్మెల్యే ప్రధాన అనుచరులుగా వ్యవహరిస్తున్న నాయకులే ఇలా గొడవకు దిగడం కలకలం రేపింది. పీఏ పనితీరుపై అసంత ృప్తులు ఎమ్మెల్యే గడ్డం వినోద్ పైకి ముసిరాయి. రోజు రోజుకూ అవికాస్త శ ృతిమించిపోయాయి. దాని ఫలితమే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ గొడవకు ఆజ్యం అపోశాయన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీకికంతకూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ పార్టీ యంత్రాంగంపై పట్టుకోల్పోవటం, కొందరికే ప్రాధాన్యత ఇవ్వడం వంటి పక్షపాత ధోరణి, ఒంటెత్తు పోకడలు గ్రూపులకు ప్రధాన కారణ మన్నా అభిప్రాయాలు మెజారిటీ శ్రేణుల్లో ఉన్నాయి. "ఆయినా వారికి అకుల్లో కాని వారికి కంచంలో" అన్నతీరున ఎమ్మెల్యే మొదటి నుంచి కాంగ్రెసులో తన మార్క్ గా కొనసాగుతున్నారు. కాంగ్రెసులో సర్వ అసంత ృప్తి, అసమ్మతి కి ప్రధాన బాధ్యత ఎమ్మెల్యేనే కనిపిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. పార్టీలో కార్యకర్తలు మధ్య విబేధాలు తలెత్తితే పరిష్కరించాలి కానీ ఎమ్మెల్యే అన్నిటికి కారణం అయితే పార్టీ మనుగడ ఎలా సాగిస్తుందని సీనియర్ నాయకులు, శ్రేణులు వాపోతున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు బ్రహ్మం రథం పట్టారు. ఈ ఘట్టం ముగిసింది. మునిసిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ముందున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజల మూడ్ కాంగ్రెస్ కు పూర్తిగా అనుకూలంగా ఉందని తరువాయి ఎన్నికల కు వెళ్ళే యోచనలో ప్రభుత్వం ఉంది. ఇలాంటి సందర్భంలో బెల్లంపల్లి లో కాంగ్రెస్లో గ్రూపులు పొడచూపడం భవిష్యత్తు ఎన్నికలపై వాటి ప్రభావం కచ్చితంగా చూపుతుందని రానున్న ఎన్నికల్లో పోటీ చేయనున్న ఆశావహులు ఆందోళన పడుతున్నారు. కాంగ్రెస్లో క్రమశిక్షణ పూర్తిగా లోపించిందనీ పార్టీ శ్రేణులు బాధపడిపోతున్నారు. క్రమశిక్షణ తప్పిన నాయకులు, కార్యకర్తలను సరిదిద్దాల్సిన ఎమ్మెల్యేనే ప్రధాన సమస్య కావడం రాష్ట్రంలో ఎక్కడా లేదన్న విమర్శలను వ్యక్తం అవుతున్నాయి. బెల్లంపల్లి క్యాంపు కార్యాలయంలో తలెత్తిన అసమ్మతి గొడవ వాట్సాప్ గ్రూపులో వైరల్ అవుతున్నది. స్థానికంగా ఈ అంశంపై చర్చ రచ్చ రచ్చగా సాగుతున్నది. సర్పంచుల సన్మానం కార్యక్రమానికి నూతనంగా ఎన్నికైన డీసీసీ అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి మొదటిసారిగా పాల్గొన్న సమావేశంలో బెల్లంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ లో రాజుకున్న గ్రూపులు బయటపడటం ఆయనకూ గొడవలు, అసమ్మతి సెగలు స్వాగతం పలికాయని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ గొడవలపై డీసీసీ అధ్యక్షుడు రఘునాథరెడ్డి ఎలా స్పందిస్తారో చూడాలి మరి.



## మద్దతిస్తున్న ఓటర్లకు ధన్యవాదాలు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**టి మీడియా,డిసెంబర్ 18 , యాదాద్రి భువనగిరి:**
బీఆర్ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంలో పార్టీ మద్దతుతో కొత్తగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ విజయం కోసం క్షేత్ర స్థాయిలో కష్టపడి పని చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలను అభినందించారు. సవాళ్లు ఎదురైనప్పటికీ, గ్రామ స్థాయిలో బీఆర్ఎస్‌కు నిరంతరం మద్దతు ఇస్తున్నందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటర్లకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. యాదాద్రి జిల్లాలో 161 మంది సర్పంచులు గెలిచినందుకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 150 మంది సర్పంచులు గెలిస్తే కూడా అధికార బలంతో దుర్వినియోగం చేసి వారు ఓడినట్లుగా చూపించారు. వారి కోసం కోర్టు వెళ్లనున్నట్లు చెప్పారు.

**సీఎం చేతులో స్పీకర్ కీలుబొమ్మ**


బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించినట్లు స్పీకర్‌కు కనిపోయించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఏది చెబితే స్పీకర్ అదే చేస్తున్నారన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు ఆడ కాదు మగ కాదు అని దుయ్యబట్టారు. 70 సంవత్సరాల వయస్సున పోచారం శ్రీనివాసరెడ్డి స్పీకర్, మంత్రి చేసి కూడా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారన్నారు.

**కార్యకర్తలకు అండగా ఉంటాం**
కల్యాణ లక్ష్మీ పథకంలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇచ్చారా? కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే ఉన్న పుస్తెలు ఎత్తుకపోయే రకాలు అన్నారు. ప్రభుత్వ పథకాలు అనేవి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్త సొమ్ము కాదని, అది రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. కార్యకర్తలపైన అక్రమ కేసులు పెడుతున్నరు, వారికి అండగా ఉండి కాపాడుకుంటామని మరోమారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి, గొంగిడి సునీత, గాదరి కిశోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య, బూడిద భిక్షమయ్య గౌడ్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ శాఖలో వినూత్న మార్పులు

- రెవెన్యూ రికార్డులన్నీ డిజిటలైజ్
- సీఎం చంద్రబాబు

**టి మీడియా,డిసెంబర్ 18 ,అమరావతి బ్యూరో:** రెవెన్యూ రికార్డులన్నీ ట్యాంపరింగ్ వీల్లేకుండా డిజిటలైజ్ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ల విధానం, నీటి భద్రత వంటి విషయాలు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సతాశీతాలిస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. 10 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి తమను పంపించేశారని, అదనంగా రూపాయి కూడా తీసుకోలేదని తనకు ఫోన్ వచ్చిందని సీఎం చెప్పారు. అలాగే తిరుపతికి వెళ్తున్న మార్గంలో చెరువులన్నీ నీటితో నిండిపోయాయని, తమకు చాలా సంతోషంగా ఉందని, ఎనర్జీ లెవల్స్ కూడా పెరిగాయని తనకు చెప్పారని సీఎం గుర్తు చేశారు. ఇలాంటి ఫీడ్ బ్యాక్ వస్తున్నప్పుడే మరింత ఉత్సాహంగా పని చేయగలమని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు.సీఎం చంద్రబాబు అధ్యక్షతన రెండో రోజు కలెక్టర్ల సదస్సు కొనసాగుతోంది. ఈ సందర్భంగా వివిధ అంశాలపై తనకు వచ్చిన ఫీడ్ బ్యాక్?ను కలెక్టర్ల కానాఫరెన్సులో పంచుకున్నారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ ఇంటి వెనుక అతి పెద్ద వాటర్ బాడీ ఉందని ఆయనకు మరింత ఎనర్జీ లెవల్స్ ఉంటాయని ఇరిగేషన్ స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్ నవ్వుతూ వ్యాఖ్యానించారు. రెవెన్యూ సహా వివిధ అంశాల్లో తనకే తెలియని మరిన్ని బెస్ట్ ప్రాక్టీసెస్?ను కొందరు కలెక్టర్లు అమలు చేయడం చాలా సంతోషంగా ఉందని సాయి ప్రసాద్ అన్నారు. సీనియర్లందరూ ఇదే విధంగా రియలైజైతే ఇబ్బందే ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు నవ్వుతూ కామెంట్ చేశారు.



**రిజిస్ట్రేషన్ శాఖలో వినూత్న మార్పులు**
అదేవిధంగా రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్‌లో ఏఐ వాడకంపై అనంతపురం కలెక్టర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రెవెన్యూ ఆఫీస్‌ను టూల్ యూజర్లకు అనువుగా మార్చామని తెలిపారు. గ్రామస్థాయిలో రికార్డుల లైబ్రరీ సిద్ధంగా ఉందన్నారు. భూ రికార్డులను స్టోరేజీలలో ఉంచటం ద్వారా అక్రమాలు అరికట్టవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా సీఎం కలుగజేసుకొని భూ రికార్డులపై అన్ని జిల్లాల కలెక్టర్లు వినూత్న ఆలోచనలు చేయాలన్నారు. పూర్తిస్థాయిలో ప్రాక్టీసెస్‌ను విస్త ృతపరిస్తే ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని వెల్లడించారు. ప్రజలకు ఏది కావాలో దానిపైనే కలెక్టర్ల సదస్సులో చర్చ జరుగుతోందని తెలిపారు. వచ్చే కలెక్టర్ల సదస్సు నాటికి కొత్త ఆలోచనలు చేసి బెస్ట్ ప్రాక్టీసెస్‌తో రావాలని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ శాఖలోనూ వినూత్న మార్పు వచ్చిందన్నారు. 22ఏ భూముల విషయంలో ఏలూరు, బాపట్ల మోడల్‌ను ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేయాలని అధికారులకు సూచించారు.

**ప్రతీ గ్రామంలో ఓ ఛాంపియన్ ఫార్మర్**
అలాగే నెల్లూరు జిల్లాలో చేపట్టిన ఛాంపియన్ రైతు' పేరిట వినూత్న కార్యక్రమంపై కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రజెంటేషన్ ఇచ్చారు. విప్లవాత్మక మార్పుల కోసమే కార్యక్రమం తీసుకున్నామని తెలిపారు. ప్రతీ గ్రామంలోనూ ఓ 'ఛాంపియన్ ఫార్మర్'ను ఎంపిక చేసి అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు. యాంత్రీకరణ పెంపు, ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించడంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వరి మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ పంటలు పండించేలా చూస్తున్నామని తెలిపారు. ప్రక ృతి సేద్యం, యాంత్రీకరణ ప్రోత్సహించేలా కార్యక్రమం చేపట్టామని గుర్తు చేశారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కలుగజేసుకొని 'ఛాంపియన్ ఫార్మర్' అనే ఇనిషియేటివ్ కార్యక్రమంపై నెల్లూరు కలెక్టర్‌ను అభినందించారు. శాఖలన్నీ ఇంటిగ్రేట్ చేసి రైతులకు ప్రయోజనకరంగా మార్చవచ్చనేది నిరూపించారని తెలిపారు. మానవ వనరులు సద్వినియోగం చేసుకునేలా 'ఛాంపియన్ ఫార్మర్' బాగుందన్నారు. అమరావతిలోనే ఉండాలని హిమాన్షు శుక్లాను కోరా, కానీ ఒక జిల్లాలో ఇంపాక్ట్ కలిగిస్తానని కలెక్టరుగా వెళ్లారు చక్కగా పనిచేస్తున్నారని తెలిపారు.వారి జీవితాల్లో మార్పు తెచ్చేలా కార్యక్రమం : ఏలూరు జిల్లాలో చేపట్టిన 'ప్రాజెక్టు మార్పు' అమలుపై ఏలూరు కలెక్టర్ వెట్రిసెల్వి ప్రజెంటేషన్ ఇచ్చారు. నాటుసారా తయారీదారుల జీవితాల్లో మార్పు తెచ్చేలా కార్యక్రమం చేపట్టామని తెలిపారు. 140 నాటుసారా తయారీ గ్రామాల్లో స్పష్టమైన మార్పు కనిపించిందన్నారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మార్పు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. వినూత్న ఆలోచనతో నాటుసారా తయారీదారుల జీవితాల్లో మార్పు తీసుకొచ్చారని ప్రశంసించారు. కేవలం అరెస్టులు, కేసులతో వారి జీవితాల్లో మార్పు తీసుకురాలేమన్నారు. ఇలాంటి కార్యక్రమాలతోనే వారిలో మార్పు తీసుకురావచ్చని నిరూపించారన్నారు. ప్రాజెక్టు మార్పు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు. డ్రగ్స్ నియంత్రణపై కూడా ద ృష్టి పెట్టాలన్నారు. డ్రగ్స్ తీసుకునే వ్యక్తులను కూడా మార్చేలా ఉపాధి కల్పించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.

## రూ.42 వేల కన్నా తక్కువ జీతం

రావు. అయితే పదవీ విరమణ ,గ్రాట్యుటీ ప్రోత్సాహకం మినహా మిగతావన్నీ చెల్లించే వేతనంలో సగానికన్నా ఎక్కువగా ఉండకూడదు. ఒకవేళ ప్రోత్సాహకాలన్నీ 50శాతం కన్నా ఎక్కువగా ఉంటే వేతనంలో ఎక్కువ మొత్తాన్నే కలుపుతారు. ఈ విధంగా మొత్తం అలవెన్సులన్నీ 50 శాతానికి మించకూడదు.


**సామాజిక కోడ్**
కొన్ని కంపెనీలు ఉద్యోగులను మోసం చేస్తున్నారు. మూలవేతనం, డీఏ తక్కువగా చూపిస్తున్నారు. ఇతర అలవెన్సులు ఎక్కువగా ఇస్తున్నారు. ఆ ఉద్యోగులకు ఈపీఎఫ్ చందా చెల్లించడంతో వారికి దక్కాల్సిన ప్రయోజనాలు దూరమవుతున్నాయి. సామాజిక భద్రత కోడ్‌లో 50% నిబంధన తీసుకువచ్చారు. ఈ నిబంధనలతో ఉద్యోగులకు తమ వేతనం నుంచి చెల్లించాల్సిన ఈపీఎఫ్ , యాజమాన్యం ఉద్యోగి ఖాతాలో జమచేసే చందా మొత్తం పెరుగుతాయి. దాంతో ఈపీఎఫ్ నిల్వలు పెరుగుతాయి. గతంలో సాధారణ ఉద్యోగులకు రూ.21 వేలు, దివ్యాంగులైన ఉద్యోగులకు రూ.25 వేల లోపు ఉంటేనే ఈఎస్?ఐసీ సేవలు లభించేవి. ఇకనుంచి వేతన వివరణలో మూలవేతనం, రిటైనింగ్ అలవెన్సు, డీఏ మాత్రమే ఉంటాయి. తద్వారా ఈ మొత్తం రూ.21 వేలలోపు ఉన్న కార్మికులంతా ఈఎస్ఐసీలోకే వస్తారు.

**ఉదాహరణకు**
ఒక ఉద్యోగికి నెలకు రూ.30 వేల వేతనం అందుతోంది. ఇందులో మూలవేతనం, డీఏ కలిపి రూ.12 వేలు వస్తుంది. ఇతర అలవెన్సులన్నీ కలిపి రూ.18 వేలు. గతంలోని నిబంధన ప్రకారం వేతనం రూ.30 వేలు దాటినందున ఆ ఉద్యోగికి ఈఎస్ఐ ప్రయోజనాలు వర్తించవు. ప్రస్తుతం కొత్త వేతన వివరణ ప్రకారం ఆ ఉద్యోగికి చెల్లించే అలవెన్సులు కలిపి మొత్తం వేతనంలో 50 శాతం కన్నా రూ.3 వేలు ఎక్కువ. దీంతో ఆ రూ.3 వేల అలవెన్సు వేతనంలో కలుపుతారు. అప్పుడు 12వేలు వేతనమైతే, 3 వేలు అలవెన్సు కలిపి రూ.15 వేలు అవుతుంది. రూ.21 వేల కన్నా తక్కువగా ఉన్నందున అతనికి ఈఎస్ఐ సదుపాయాలు అందుతాయి.

## ఎన్నికల ను విజయవంతంగా పూర్తి చేసిన కరీంనగర్

**రాష్ట్ర ఎన్నికల సంఘం అభినందన**

**టి మీడియా,డిసెంబర్ 18 ,కరింనగర్:** మూడు దశల్లో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని విజయవంతంగా పూర్తిచేసిన మొదటి జిల్లాగా కరీంనగర్ నిలిచింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఎన్నికల సంఘం పేర్కొంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ జిల్లాలో మొత్తం మూడు దశల్లో అన్ని జిల్లాల కంటే ముందుగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసిన జిల్లాగా కరీంనగర్ నిలిచినందుకు గాను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో బాటు ఎన్నికల యంత్రాంగాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రశంసించింది.జిల్లాలో ఈనెల 11,14,17 తేదీల్లో గ్రామపంచాయతీ ఎన్నికలకు పోలింగ్ జరిగింది. 11న గంగాధర, చొప్పదండి, రామడుగు, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాలకు నిర్వహించిన పోలింగ్ 81.42 శాతం నమోదయింది. రెండో విడతలో ఈనెల 14న చిగురుమామిడి, గన్నేరువరం, శంకరపట్నం, తిమ్మాపూర్, మానకొండూర్ మండలాలకు పోలింగ్ నిర్వహించగా 86.58 శాతం పోలింగ్ నమోదయింది. మూడో విడతలో హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, వి సైదాపూర్ మండలాలకు పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగగా 86.42% పోలింగ్ నమోదయింది. పంచాయతీ ఎన్నికలను మూడు దశల్లోనూ విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అధికారులు, పోలింగ్ సిబ్బందికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందనలు తెలిపారు. సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణకు క ృషి చేసిన సాధారణ పరిశీలకులు వెంకటేశ్వర్లును, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ ను కలెక్టర్ అభినందించారు.



## యాసంగి పంటకు సాగునీరు

**జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్**

**టీ మీడియా డిసెంబర్ 18, టేక్మాల్ ప్రతినిధి:** యాసంగి పంట కోసం (తైబంద్ పెట్టి) సాగు నీరు అందించాలని తాసిల్దార్ తులసిరామ్ గారికి రైతులతో కలిసి నాయికోటి భాస్కర్ విన్న వించడం జరిగింది తమరితో మనవి చేయునది ఏమనగా టేక్మాల్ గ్రామస్తులమైన మేము వ్యవసాయంపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నాం. టేక్మాల్ గొల్లగూడం గ్రామ పరిధిలోని పెద్ద చెరువు,చిన్న చెరువు,పంతులు చెరువు,కుడి చెరువు కింద ఆయకట్టు ఉన్న భూములలో వరి సాగు చేస్నుకని జీవనోపాధిని పొందుతున్నాము. టేక్మాల్ పరిధిలోని ఆయా చెరువుల్లో నీళ్లు నిండుగా ఉన్నాయి. ఈ యాసంగిలో వరి పంటను సాగు చేయడానికి తమరు తైబందు పెట్టినట్లయితే ఆయా చెరువుల కింద ఉన్న ఆయకట్టులో రైతులు వరి పంటను సాగు చేసుకుంటారు. తుకాలు వేసుకునే సమయం కూడా తగ్గర పడుతోంది. కావున తమరకు తైబంద్ పెట్టి రైతులు పంట సాగు చేసుకునే విధంగా తగు చర్యలు తీసుకోగలరు. చెరువులో నీళ్లు ఉన్నప్పటికిని పంట సాగుకు అనుమతించకపోతే గ్రామంలోని చాలా మంది రైతులు జీవనోపాధి కోసం వలస వెళ్ల అవకాశం ఉంది. కావున తమరు రైతుల పట్ల సానుకూలంగా స్పందించి రైతుల సంక్షేమం కోసం తైబంద్ పెట్టాలని కోరారు. అలాగే నాయికోటి సుప్రజా భాస్కర్(తాజమాజీసర్పంచ్,).బిఆర్ఎస్ జిల్లా యువత కార్యదర్శి నాయికోటి భాస్కర్ ఆధ్వర్యంలో టేక్మల్ గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులమఈ కార్యక్రమంలో. సుబేధర్ సురేష్.మిదిగౌని సాయిబాబా.సాదు లింగం.బాలు.రాఖీ.శివరాజ్.సంజీవులు.అమ ృతీ. భూమయ్య. జోగయ్య.మల్లేష్. సతీష్.అనిల్.యాదయ్య.ఎల్లప్ప.నాగరాజు.వెంకటేశం. మల్లయ్య.సత్యం. రాములు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

